తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
20 అక్టోబర్ 2025
పేజీలు : 8



## బస్టాండులో కూలిన పెచ్చులు

### ఆందోళన చెందిన ప్రయాణికులు

**బిచ్కుంద అక్టోబర్ 19 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీ బస్టాండ్ ఆవరణలో శనివారం రాత్రి సమయంలో పెచ్చులు ఊడిపడటంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మరమ్మతు పనులు ఏడాది కూడ పూర్తి కాకుండానే బస్టాండ్ శిథిలావస్థకు చేరడం పనుల్లో నాణ్యతా లోపాలు స్పష్టంగా కనిపిస్తుంది. కాగా ఈ బస్టాండులో తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక నుండి నిత్యం వందలాదిమంది జనాలు ప్రయాణి స్తుంటారు. ఇందులో భాగంగా స్థానిక నాయకులు ఘటన స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ ఈ ఘటన రాత్రి సమయంలో జరగడం వలన అదృష్టవశాత్తూ ఎవరికీ ప్రమాదం జరగలేదని, ఒకవేళ పగటి వేళ జనాలు రద్దీగా ఉన్నప్పుడు జరిగి ఉంటే ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నాణ్యతలేని పనులను నిలిపివేసి, నాణ్యతతో కూడిన పనులను చేపట్టాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల సొమ్ముతో జరిగే పనుల్లో నాణ్యత ఉండాలని, కేవలం నామ్ కే వాస్తే ఫోటోలకు ఫోజులు గాకుండ కామ్ కే వాస్తే పనులు చేయాలని డిమాండ్ చేశారు. జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నాణ్యతతో కూడిన పనులు చేయాలని, ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరించాలని వారు పేర్కొన్నారు. వీరిలో పిట్ల సాయి, రాజు, సంజు పటేల్, హన్మండ్లు మరియు స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శృంగేరి పీఠాధిపతి విధిశేఖర భారతి

## తీర్థ స్వామికి ఘన స్వాగతం

### స్వామివారికి అడుగడుగునా పూలవర్షం



**వేములవాడ (జనంసాక్షి):** శృంగేరి శారదా పీఠాధిపతి విధిశేఖర భారతి తీర్థ మహాస్వామివారికి స్వాగతం పలికేందుకు వేములవాడలో, మంగళ వాయిద్యాలతో పాటు గజమాలతో స్వాగతం గజ మాలతో స్వాగత ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ .పీఠాధిపతి రాక సందర్భంగా చెక్కపల్లి బస్టాండ్ నుండి రాజన్న ఆలయం వరకు రోడ్డుకు ఇరువైపులా మహిళలతో పూలాభిషేకం నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం కోసం మార్గమధ్యంలో నిలబడే మహిళలకు ఆది శీనివాస్ పక్షాన పూలను పంపిణీ చేశారు. స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించి, శృంగేరి పీఠాధిపతి రాక సందర్భంగా భక్తిపూర్వక వాతావరణం నెలకొనేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి మహిళలు, పుర ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

వార్తా మెయిన్ పేజీలో

ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు విశేష స్పందన..

జిల్లా ఖో ఖో సంఘ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..

## నగర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

○ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్..

గోదావరిఖని, జనంసాక్షి :

నగర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదన్నారు.కొత్తగా నిర్మించిన వ్యాపార సంస్థలను ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ఆదివారం ప్రారంభించారు. గోదావరిఖని బస్టాండ్ సమీపంలో ఇటీవల నిర్మించిన వ్యాపార సంస్థలను ఆయన ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఇబ్బడి మబ్బడిగా ఉన్న వ్యాపార సంస్థలను తొలగించి ప్రస్తుతం ప్రణాళిక బద్ధంగా వ్యాపార సంస్థలను ఏర్పాటు చేశామన్నారు.అభివృద్ధి విషయంలో ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఊరుకునేది లేదన్నారు.కూల్చివేసే ముందు ప్రతి విషయంలోనూ ప్రభుత్వ అధికారులతో సంప్రదించి ప్రణాళిక బద్ధంగా నిర్ణయం తీసుకుని..అభివృద్ధి పనులు చేసుకుంటూ వచ్చానన్నారు. ఎవరిని బాధ పెట్టాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి.. నాయకులకు లేదని పేర్కొన్నారు.ఇక్కడున్న వ్యాపారులకు ప్రారంభంలో ఇబ్బందులు ఉనప్పటికీ ప్రస్తుతం అభివృద్ధి



కనిపిస్తుందని,భవిష్యత్తుతరాలకు ఇది ఆదర్శంగా మారుతుందన్నారు.అంతేకాకుండా ప్రధాన పట్టణ ప్రధాన చౌరస్తాలో ప్రత్యేక వ్యాపార సముదాయాలు, ప్రత్యేక విశాలమైన రహదారులు, ఓల్డ్ అశోక్ వద్ద కాంప్లెక్స్, పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద ప్రత్యేక సముదాయం, ఫైవింక్లైన్ ఏరియా, తిలక్‌నగర్ లో కాంప్లెక్స్ నిర్మాణాలను చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యాపారులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభగల అధ్యక్షులు, సోషల్ మీడియా తదితరులు ఉన్నారు.

కత్తులతో వీరంగం సృష్టించిన

## యువకుల అరెస్ట్

○ దాడి చేసిన కొన్ని గంటల్లోనే అదుపులోకి తీసుకున్న పోలీసులు..

○ కత్తులు, కారు స్వాధీనం యువకుల రిమాండ్

○ వివరాలను వెల్లడించిన ఎస్సై శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్,అక్టోబర్ 19(జనంసాక్షి) :** సుల్తానాబాద్, మండలంలో సంచలనం సృష్టించిన యువకుల కత్తుల దాడిలో ఐదుగురు నిందితులను పోలీసులు కొన్ని గంటల్లోనే అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం గోదావరిఖని ప్రాంతానికి చెందిన గొల్ల మహేష్,పెద్దపల్లి శాంతినగర్ కు చెందిన మహేష్ బావమరిది మబ్బు ప్రవీణ్,గతంలో నరసయ్య పల్లి లో ఉన్న బంధువుల ఇంటికి వచ్చేవారని మార్గమధ్యలో గర్రెపల్లి వద్ద ఉన్న నయీామ్ పాషా చికెన్ సెంటర్ వద్ద చికెను కొనుగోలు చేసేవారని తెలిపారు. గతంలో కొనుగోలు చేసిన సందర్భంలో నయీామ్ పాషా చికెన్ కొద్దిగా ఆలస్యంగా ఇవ్వడంతో గొడవ కు దిగారని షాపులో ఒక్కడినే ఉండడంతో ఆలస్యంగా ఇచ్చారని యజమాని చెప్పినా దానిని మనసులో పెట్టుకొని నయం పాషా ను ఎప్పటికైనా చంపుతామని బెదిరించి వెళ్లిపోయారని అనంతరం పథకం రచించి తమ స్నేహితులు అయినా జమ్మికుంట ప్రాంతానికి చెందిన ఆకుల శంకర్ వర్మ లు గోదావరిఖని లో నివసిస్తున్నాడని, మరో మిత్రుడు గోదావరిఖనిలో నివసిస్తున్న బలి మహేందర్, గోదావరిఖనికి చెందిన మరో మిత్రుడు కొత్తూరు సంపత్ కుమార్ ఐదుగురు కలసి నయీామ్ పాషను చంపాలని తమ కారులో గురువారం, సుల్తానాబాద్ మండలం లోని గొల్లపల్లి కి చేరుకొని అక్కడ మద్యం సేవించి నయీామ్ పాష ను అంతమొందించేందుకు దాదాపు

మిగతా 5లో

## పద్య గేయాలతో ఆలోచింప చేసిన మేఘవిచ్ఛేదనం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (జనం సాక్షి)**గజల్ కవి సూరారం శంకర్ కామారెడ్డి లో మేఘ విచ్చే దినం పుస్తకావిష్కరణ, పుస్తకాన్ని ఆవిష్కరించిన సూరారం శంకర్‌తెరవే జిల్లా ఉపాధ్యక్షులు కవి రచయిత ఎనిశెట్టి గంగా ప్రసాద్, రచించిన మేఘవిచ్ఛేదనం పుస్తకంలో కామారెడ్డి లోని జలవిలయ వేదనను వర్ణించారని ఎన్నో సూచనలు ఉన్నాయని పుస్తక ఆవిష్కర్త సూరారం శంకర్ అన్నారు,కామారెడ్డిలో ఆదివారం తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనంలో ఎనిశెట్టి గంగా ప్రసాద్ రాసిన మేఘ విచ్ఛేదనం పుస్తక ఆవిష్కరణ సూరారం శంకర్ చేశారు ఈ సందర్భంగా ఆవిష్కర్త మాట్లాడుతూ మేఘవిచ్ఛేదనం పుస్తకంలో ఆలోచనాత్మకమైన అంశాలు ఉన్నాయని అన్నారు.సభకు అధ్యక్షత వహించిన తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ సాహిత్యం సమాజాన్ని ఆలోచింపజేయాలని మార్గదర్శకంగా నిలవాలని సమాజానికి ఆపద వచ్చినప్పుడు తోడుగా నిలవాలని అన్నారు.పుస్తక కర్త ఎనిశెట్టి గంగా ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో మంచి రచనలు చేస్తానని అన్నారు. ఈ పుస్తకా ఆవిష్కరణ కార్యక్రమంలో పుస్తక కర్త ఎనిశెట్టి గంగా ప్రసాద్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మోహన్ రాజ్,మంద పీతాంబర్,శ్యామ్ కుమార్ మౌర్య,కాశ నరసయ్య,తిరుపతిరావు,సంఘ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటి, కందుకూరి శ్రీనివాస్.తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకి ప్రశంసా పత్రాలు అందజేత



**మెట్ పల్లి, అక్టోబర్ 19(జనం సాక్షి)**మెట్ పల్లి మండలంలోని బండలింగపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు కరాటే లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సందర్భంగా వారికి ఆదివారం వారికి ప్రశంసా పత్రాలు అందజేయడమైనదని జె.కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ బండలింగాపూర్ కరాటే శిక్షకులు నవీన్ మాస్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండలింగాపూర్ గుడి ప్రాంగణంలో బెల్ట్ పరీక్షా నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తీర్ణత సాధించిన 30 మంది కరాటే విద్యార్థులకు, ఉత్తమ ప్రతిభా పురస్కారాలు, బెల్టులు, ప్రశంసా పత్రాలు అందించామని పేర్కొన్నారు.ఇలాంటి యుద్ధ విద్యలాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఉపయోగ పడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు నవీన్, ఆర్. రమేష్, రాజు, ఈశ్వర్ ప్రసాద్, జి. రమేష్, విక్రమ్, మల్లేశం, కరాటే విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (జనం సాక్షి)**జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడినందుకుగాను ఇప్పటికే 81 మందిపై కేసులు నమోదు జిల్లాలో 85,312 రూపాయాలనగదు ,41మొబైల్స్,09 మోటార్ సైకిళ్లనుస్వాధీనం పేకాట,స్థావరాలపై నిఘా కొనసాగుతుందని జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర ఐపిఎస్.వెల్లడించారు.కామారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో జూదం పేకాట ఆడుతున్న వారిపై తేదీ 18.10.2025 నుండి ఇప్పటి వరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి నగదు, మొబైల్ ఫోన్లు, మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడిన వారిపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగినది అని ఎస్పి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ..గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో, బహిరంగ ప్రదేశంలో జూదం పేకాట మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712686133 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు, 100 డైల్ లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ఆవునూర్ గ్రామంలో బిసి జె ఏసి కమిటీ ఏర్పాటు



**ముస్తాబాద్ అక్టోబర్ 19 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం, ఆవునూర్ గ్రామంలో 14 బీసీ కులాల ఆధ్వర్యంలో బిసి జేఏసీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులు మిరియాల్ కార్ శ్రీనివాస్, బిసి జేఏసీ అధ్యక్షులు.నక్క దాసరి రవీందర్, ఉపాధ్యకులు. పిట్ల రాజు,బండి ఆశయ్య గౌడ్, బషీర్ ఆలీ, శాగా ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి. జవ్వాజి బాలకృష్ణ గౌడ్, కార్యదర్శులు. జవ్వాజి చంద్రశేఖర్ గౌడ్, ఆంధ్రకు శివ చందు, కాసారపు శ్రీకాంత్, గోపన్నగారి వెంకటరాజు, కోశాధికారి. బందెల నర్సయ్య, బైరి శ్రీనివాస్ గౌడ్, సలహాదారులు. చేపూరి శ్రీనివాస్,డాక్టర్ రాజేంద్రప్రసాద్, మూడేపల్లి రాజు, రేగుల దేవరాజు, కార్యవర్గ సభ్యులు గోపన్నగారి శ్రీనివాస్, ఎలుసాని నర్సయ్య, డోలి ఎల్లం, పాశికంటి బాలయ్య, ఆడెపు ప్రతాప్, పసుపు నూరి యాదగిరి, జనపాల శ్రీను, తోట అశోక్, మంత్రి రాజు, కొత్తపల్లి శ్రీనివాస్, నక్క దాసరి దేవరాజ్, ఎండి నజీర్, కాసారపు రవి, సలీం, గట్ల రమేష్ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని బీసీ కులాల సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నూతన బిసి జేఏసీ అధ్యక్షులు నక్క దాసరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేస్తామని కామారెడ్డి సభలు ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది నిలిచిన మాటలు నిలబెట్టుకోవాలి బీసీలు రాష్ట్రంలో తలుచుకుంటే ప్రభుత్వానికి ప్రమాదం . సమాజ హక్కుల సాధన, బీసీ రిజర్వేషన్ల బలోపేతం, రాజకీయసామాజిక హక్కుల కోసం ఇది ఒక చారిత్రాత్మక అడుగు. బీసీ సమాజ ఐక్యతే శక్తి హక్కుల కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం పిలుపునిచ్చారు

## కమాన్ పూర్ - పెంచికల్ పేట డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజక వర్గం పరిధిలోని పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ – పెంచికల్ పేట డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభ మయ్యాయి. ఇందులో భాగంగా రోడ్డుకి ఇరువైపులా 8 ఇంచుల లోతు తో నాలుగు ఫీట్ల వెడల్పు చొప్పున మట్టిని జెసిబిల సాయంతో తొలగించి డస్ట్ తో మిక్స్ చేసిన కంకర పోస్తున్నారు. ఈ డబుల్ రోడ్డు నిర్మాణం కొరకు మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని సిఆర్ఆర్ కింద నాలుగు కోట్ల నిధులను కొన్ని నెల క్రితం మంజూరు చేయించారు. అయితే వర్షాల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యం అయ్యింది. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ తో పనులను చేపట్టారు. కాగా రోడ్డు నిర్మాణ పనులను మంథని పంచాయతీరాజ్ ఏఈ అనుదీప్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఆయన వెంట కమాన్ పూర్ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు తో పాటు పనులు చేపడుతున్న సంస్థకు సంబంధించిన కాంట్రాక్టర్ ఉన్నారు.

## బస్టాండులో కూలిన పెచ్చులు

### ఆందోళన చెందిన ప్రయాణికులు



**బిచ్కుంద అక్టోబర్ 19 (జనంసాక్షి)**కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజ కవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీ బస్టాండ్ ఆవరణలో శనివారం రాత్రి సమయంలో పెచ్చులు ఊడిపడటంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మరమ్మతు పనులు ఏడాది కూడ పూర్తి కాకుండానే బస్టాండ్ శిథిలావస్థకు చేరడం పనుల్లో నాణ్యతా లోపాలు స్పష్టంగా కనిపిస్తుంది. కాగా ఈ బస్టాండులో తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక నుండి నిత్యం వందలాదిమంది జనాలు ప్రయాణిస్తుంటారు. ఇందులో భాగంగా స్థానిక నాయకులు ఘటన స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ ఈ ఘటన రాత్రి సమయంలో జరగడం వలన అదృష్టవశాత్తూ ఎవరికీ ప్రమాదం జరగలేదని, ఒకవేళ పగటి వేళ జనాలు రద్దీగా ఉన్నప్పుడు జరిగి ఉంటే ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నాణ్యతలేని పనులను నిలిపివేసి, నాణ్యతతో కూడిన పనులను చేపట్టాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల సొమ్ముతో జరిగే పనుల్లో నాణ్యత ఉండాలని, కేవలం నామ్ కే వాస్తే ఫోటోలకు ఫోజులు గాకుండ కామ్ కే వాస్తే పనులు చేయాలని కూడిన పనులు చేయాలని, ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరించాలని వారు పేర్కొన్నారు. వీరిలో పిట్ల సాయి, రాజు, సంజు పటేల్, హన్మండ్లు స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రగతి పాఠశాల పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

**రాయికల్ అక్టోబర్ 19 (జనం సాక్షి):**జగిత్యాల జిల్లా రాయికల్ లోని ప్రగతి పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ ఉత్సవాల రూపంలో ఘనంగా జరిగింది. 1999-2000 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇరవై ఐదు సంవత్సరాల తర్వాత పూర్వ స్నేహితులు, గురువులు ఒకే వేదికపై కలుసుకోవడంతో శివాజీ రెడ్డి గార్డెన్ ప్రాంగణం ఆనందోత్సాహాలతో కళకళలాడింది.పూర్వ విద్యార్థులు తమ విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆ రోజుల్లో నేర్చుకున్న విలువలు, ఆచారాలు తమ జీవిత విజయాలకు పునాది అని వారు గుర్తుచేసుకున్నారు. గురువులు విద్యార్థుల విజయాలను ప్రశంసిస్తూ, "విద్యార్థుల ఎదుగుదలే పాఠశాల గర్వకారణం" అన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, "ఈ సిల్వర్ జూబ్లీ వేడుక కేవలం జ్ఞాపకోత్సవం మాత్రమే కాదు, పాఠశాల చరిత్రలో ఒక గర్వకారణమైన అధ్యాయం. పూర్వ విద్యార్థుల అనుబంధం, ఆత్మీయత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎలగందుల శ్రీనివాస్, ఇనుగందుల రవి ఖదీర్,చంద్రశేఖర్,సత్యం, ఆజం, రవీందర్,రాజేశం,భూమయ్య, రాజన్న ,పూర్వ విద్యార్థులు గుట్ట సాయి కృష్ణ,బత్తిని ప్రణీత్, ఎన్నం మహేష్,జక్క రంజిత్, సర్ది జైపాల్, గజ్జి వేణు, ఎద్దండి దివాకర్ రెడ్డి, కార్తీక్, రాజేందర్ రెడ్డి, చింత రాజేష్,సోహెల్,హరికృష్ణ, భాగ్యలక్ష్మి,సునీత,అన్నపూర్ణ, కాయితి మానస తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి కేసు నమోదు



**నిజంసాగర్ అక్టోబర్ 19 (జన ంసాక్షి)** నిజ ంసాగర్ మం డలంలోని మల్లూరు గ్రామంలో బహి రంగంగా పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు. ఈ సందర్భ ంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు మల్లూరు గ్రామంలో శనివారం రాత్రి పేకాటాడుతున్న వారిని పట్టుకొని మూడు సెల్ ఫోన్లు ఐదుగురు వ్యక్తులను 21680 రూపాయలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# లాభాలు కురిపిస్తున్న త్రిమూర్తుల ఆడ - మగ వరి సీడ్స్



**ముత్తారం అక్టోబర్ 19(జనంసాక్షి )**త్రిమూర్తుల ఆడ-మగ" వరి సీడు సాగు చేస్తున్న రైతులకు అధిక దిగుబడి వస్తుండడంతో రైతులందరూ త్రిమూర్తుల ఆడ-మగ సీడ్ పంటలను సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కొంతమంది రైతులు సాగుచేసిన త్రిమూర్తుల ఆడ-మగ సీడ్ పంటలను ఆదివారం త్రిమూర్తుల సీడ్ ఆర్గనైజర్ అమ్ము దేవేందర్, సబ్ ఆర్గనైజర్ మద్దెల దేవాకర్, త్రిమూర్తుల సీడ్ కంపెనీ ఏజీఎం సంతోష్, పిఓ రాజేందర్, ఫీల్డ్ సూపర్వైజర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం సీడ్ ఆర్గనైజర్ అమ్ము దేవేందర్, సబ్ ఆర్గనైజర్ మద్దెల దేవాకర్ రైతులకు ఎరువుల వాడకంపై తమ పంటలను సాగు చేసిన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సాగుకు కావాల్సిన సలహాలు,సూచనలు ఇచ్చారు. త్రిమూర్తుల సీడు సాగు చేస్తున్న రైతులు తమ పంటలు వర్షాకాలంలో కానీ, వేసవి కాలంలో త్రిమూర్తుల సీడు సాగు చేయడంతో ఒక ఎకరాకు 10 నుండి 15 వరకు క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని అన్నారు. ఈ త్రిమూర్తుల ఆడ-మగ సీడ్ రైతులకు లాభదాయకం కావడంతో వివిధ గ్రామాల్లోని రైతులందరూ ఇదే సీడు సాగు చేసేందుకు మొగ్గ చూపుతుండడంతో త్రిమూర్తుల సీడ్ ఆర్గనైజర్లు రైతుల వెంటే ఉంటూ రైతుకు లాభం జరిగే విధంగా సలహాలు సూచనలు ఇస్తూ ఇదే సీడును ఇస్తామని రైతులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ గట్టు రమేష్ గౌడ్, శ్రీనివాస్,కరుణాకర్,సతీష్, పాంచాల చక్రపాణి, మధుకర్ తోపాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కల్లుగీత వృత్తి రక్షణకై ప్రభుత్వం చట్టాలు చేయాలి




### కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ డిమాండ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (జనం సాక్షి)
కల్లుగీత కార్మిక సంఘం 68 సంవత్సరాల వార్షికోత్సవాల సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడి ఆదివారం వరకు 68 సంవత్సరాలు అవుతుందని ఈ 68 సంవత్సరాల ప్రయాణం లో ఎన్నో విజయాలు సాధించుకున్నాం ఇంకా సాధించాల్సినవి ఉన్నాయని 1957 లో ధర్మాభిక్షం దాట్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంఘం దొరలను భూస్వాములను ఎదిరించి హక్రాజు మామ్లా లను రద్దు చేయించుకుని సొసైటీలను ఏర్పాటు చేసుకొని చెట్టుపై హక్కుఎక్స్‌గ్రేషియా పెన్షన్ లాంటి అనేక హక్కులను సాధించుకున్నామని అనేకమంది నాయకులు ధర్మ బిక్షం ఎస్ ఆర్ దాట్ల మల్లయ్య తొట్ల మలుసూరు లాంటి అనేకమంది అమరవీరుల స్ఫూర్తితో కల్లు గీత కార్మిక సంఘం దీక్షతో పని చేస్తుందని భవిష్యత్తులో కూడా అదే విధంగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత గీత కార్మికుల సంక్షేమానికి అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టాలో ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు పోరాటాల ద్వారా తెలియజేస్తూ కార్మికుల పక్షాన నికరంగా నిలబడి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. వృత్తి రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను నిర్వహిస్తుందని ఈ పోరాటాల్లో యువత కల్లు గీత కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ప్రభుత్వం వృత్తిలో ఆధునీకరణ చేపట్టి మార్కెట్ సౌకర్యం కల్పిస్తే 5 లక్షల మందికి ఉపాధి దొరుకుతుందని కేరళ రాష్ట్రం ఇజ్రాయిల్ దేశంలో కల్లుగీత వృత్తి మీద ఆధునికరణ చేసి లక్షలాది మందికి జీవనోపాధి కలిగిస్తుందని కావున కల్లగీత వృత్తిని రక్షించాలంటే మద్యం తగ్గించి స్వచ్ఛమైన కల్లును ప్రజలకు అందించే విధంగా అధునికరణ చేపట్టాలని మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ జిల్లా నాయకులు శేర్ల సాయ గౌడ్, డి,నారా గౌడ్, ఎం, రవీందర్ గౌడ్, కె,మోహన్ గౌడ్, డి రాజా గౌడ్, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సుందరం ఫౌండేషన్

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామపంచాయతీ పరిధిలోని పేద కుటుంబానికి చెందిన ఈటవేన రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విష యం తెల్సిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 25 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు ఆదివారం అందజేసారు. ఈ కార్యక్రమంలో కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, కుక్క ప్రసాద్, జంగిలి మల్లయ్య, ఈటవేన పర్వతాలు, గుర్రం పోట్ల సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.



### మాజీ సర్పంచ్ సహకారం

## రోడ్డుకు ఇరుపక్కల తుమ్మలు తొలగింపు



**రామగిరి, జనంసాక్షి :** రామగిరి మండలం రత్నాపూర్-రాంనగర్ మధ్య ప్రధాన రహదారిలో ఆదివారం తుమ్మలు,పిచ్చి మొక్కలు తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా తుమ్మలు అడ్డంగా ఉన్నాయని పలువురు గ్రామస్తులు మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు దృష్టికి తీసుకొచ్చారు దీంతో బ్లేడు ట్రాక్టర్ తో సింగరేణి నర్సరీ నుండి రాంనగర్ మీదిగా రత్నాపూర్ వరకు సిమెంట్ రోడ్డు ఇరువైపులా ఉన్న తుమ్మలను తొలగించారు. లక్ష్మీ నగర్ ప్లాట్ లో పలు ప్రాంతాలలో తుమ్మలను తొలగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కోవ్వూరి సురేష్, భోగ సతీష్, సందేవేన కుమార్, రాజన్న, కట్ట సంతోష్, మెకానిక్ రమేష్,తన్నీరు ప్రదీప్,సూత్రం నరేష్ పాల్గొన్నారు.

## ఆరు కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**గోదావరిఖని, జనంసాక్షి :**మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో నీ స్థానిక సూపర్ బజార్ సెంటర్ వద్ద గోదావరిఖని వాస్తవ్యులు మీసాల సతీష్ కుమార్ దంపతులు, మిత్ర బృం దం ఆధ్వర్యంలో దీపావళి పండుగను పురస్కరించుకొని నిరుపేద లైన ఆరు కుటుంబాలకు సుమారు 15 వేల రూపాయలు విలువగల నిత్యవసర సరుకులుస్థానిక మూగజీవాల సంరక్షణ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు బాపూరావు, రిటైర్డ్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖని వాస్తవ్యులు ఉప్పుల శ్రీధర్ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్నేహి తులు ధన్యవాదాలు తెలియజేశారు,ప్రతినెల నిరుపేదలకు ఈ విధంగా సహాయం అందిస్తున్న స్థానికులుశాలువాతోసన్మానం చేసితను చేసిన సేవలను కొనియాడారు.

# విద్యుత్ బకాయిలు చెల్లించండి

## గ్రామం లో మైక్ తో తిరిగి విద్యుత్ బకాయిల చాటింపు

## విద్యుత్ బకాయిల వసూలు కు లైన్మెన్ రాజు ప్రయత్నం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 19,(జనం సాక్షి )**పెండింగ్ లో ఉన్న విద్యుత్ బకాయిలు వెంటనే చెల్లించాలని గ్రామంలో మైక్ పట్టుకుని తిరిగి చాటింపు వేస్తూ విద్యుత్ బకాయిల వసూలు కు వినుత్నంగా విద్యుత్ శాఖ లైన్ మెన్ కోలిపాక రాజు ప్రయత్నం పలు శాఖ అధికారులకు ఆదర్శంగా నిలిచింది. వివరాల్లోకెళ్తే.. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ లైన్మెన్ కొలిపాక రాజు అదివారం గ్రామంలో విద్యుత్ శాఖకు తమ వాడుకున్న కరెంటు బిల్లులు కట్టాలని కోరుతూ చిన్న మైకును పట్టుకొని వార్డులలో తిరుగుతూ కరెంటు బిల్లులు వసూలు చేస్తూ పనిచేస్తున్న దృశ్యాలు అగుపించాయి. శనివారం గ్రామంలో విద్యుత్ శాఖ జిల్లా అధికారి సుదర్శనం, మెట్ పల్లి డివిజనల్ అధికారి మధుసూదన్ ఆదేశాల మేరకు ఇబ్రహింపట్నం ఎఇ సతిష్ గ్రామంలో విద్యుత్ బకాయిల క్యాంపు నిర్వహించారు. మరికొంత మంది బకాయిలు చెల్లిచటం లేదనే కారణంగా వార్డులలో ఉదయం నుండి లైన్మెన్ రాజు తిరిగి చాటింపు వేసి మరి వసూలు చేయడం గమనార్హం. లైన్ మెన్ రాజు పని తీరు ఆదర్శం...ఆదివారం వస్తే సెలవు అని చెప్పే పలు శాఖల సిబ్బంది పనితీరు ఉండగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ వసూలు,లైన్మెన్ గా విధులు, సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా విధులు, విద్యుత్ స్తంభాల వద్ద కార్మికులుగా విధులు నిర్వహిస్తూ, పలు శాఖల అధికారులకు అదర్శంగా నిలిచి వేములకుర్తి సబ్ స్టేషన్ పరిధిలో మూలరాంపూర్, బర్దిపూర్ ,వేములకుర్తి గ్రామాల రైతుల,విద్యుత్ కంజుమర్ ల, ప్రజల మన్ననలు,ఉన్నత అదికారుల మెప్పు పొందుతున్నాడు.

## ధర్మ విజయ యాత్రను విజయవంతం చేయడానికి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



**రుద్రంగి అక్టోబర్ 19 (జనం సాక్షి)**శృంగేరి జగద్గురు విధుశేఖర భారతి స్వామి వారికి స్వాగతం పలికేందుకు రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ఆధ్వర్యంలో బయలుదేరిన రుద్రంగి మండల కాంగ్రెస్ నాయకులుఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి మాట్లాడుతూ...శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి వారి ధర్మ విజయ యాత్ర ను విజయవంతం చేయడానికి రుద్రయ్య నుండి కాంగ్రెస్ నాయకులు బయలుదేరుతున్నట్లు తెలిపారు. మండల కేంద్రం నుండి స్వామి వారి కార్యక్రమంలో భక్త జనులు పెద్ద ఎత్తున తరలిరావాలి,భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యంకావాలని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, బైరి గంగ మల్లయ్య, గండి నారాయణ, తర్రే లింగం, పల్లి గంగాధర్, దాసరి గంగ రాజం, మాడిశెట్టి అభిలాష్, సుర యాదయ్య, దయ్యాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి

## దీపాల కాంతులవలె ప్రతి ఇంటా వెలుగులు నిండాలి

## ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు



**రాయికల్ అక్టోబర్19 (జనం సాక్షి):**చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని..దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ (జనం సాక్షి రిపోర్టర్) ఉరుమడ్ల సంజీవ్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకు ంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగతో తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. చిన్నపిల్లలను బాణాసంచాకు దూరంగా ఉంచాలని సూచించారు.

## ఏనేగుట్టను కేపిసి సంస్థ తవ్వడంతో అడ్డుకున్న గ్రామస్తులు



**నాగిరెడ్డిపేట,అక్టోబర్ 19 జనం సాక్షి**...మండలంలోని పోచారం గ్రామ శివారులో పోచారం ప్రాజెక్టు పక్కన ఉన్న ఏనెగుట్టను కెపిసి సంస్థ రోడ్డు కాంట్రాక్టర్ ఎటువంటి అనుమతులు లేకుండా గుట్టను తవ్వుతున్నారన్న విషయం తెలుసుకున్న పోచారం గ్రామ అభివృద్ధి కమిటీ మరియు గ్రామ ప్రజలు ఆప్రాంతానికి వెళ్లి అట్టి పనులను ఆపేవేశారు.గుట్ట తవ్వడం వల్ల రానున్న రోజుల్లో గ్రామానికి ముంపు పొంచి ఉందని తద్వారా గ్రామంలో నుంచి నీరు వచ్చే అవకాశాలు ఉన్నాయని వాపోయారు.ఏనేగుట్ట పూర్తిగా తవ్వడంతో ఇటీవల కురిసినటువంటి వర్షాలు రానున్న రోజుల్లో పడితే పోచారం గ్రామంలోకి నీరు చేరి నీట మునిగే అవకాశాలు ఉన్నాయని సంబంధిత సంస్థ యాజమాన్యం పనులు ఆపేయాలని లేదంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.దీంతో సంబంధిత సంస్థ కాంట్రాక్టర్ ప్రతినిధి తమ యజమానికి వివరించి పనులను ఆపేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నర్సాగౌడ్, గోపాల్ గౌడ్,శ్రీనివాస్,సొసైటీ డైరెక్టర్ కుంటోళ్ల యాదయ్య,గ్రామ పెద్దలు బాపూరావు మల్లారెడ్డి,కిరణ్ కుమార్,సంగమేష్,రమేష్, గ్రామ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాలధారణ తేదీల కరపత్రం ఆవిష్కరణ

### అయ్యప్ప స్వామి మాలధారణ తేదీలు ఖరారు



**మెట్ పల్లి, అక్టోబర్ 19,(జనం సాక్షి)**జిల్లా లోని మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సాధారణ సమావేశం నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. అయ్యప్ప స్వామి భక్తులు మాలధారణ చేసుకునేందుకు తేదీలను నిర్ణయించి కరపత్రం రూపొందించగా కరపత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల ధారణ తేదీల కరపత్రలను ఆలయ కమిటీ,అలయ గురు స్వామి మంత్రి అంజయ్య ఆదివారం ఆవిష్కరణ చేశారు.నవంబర్ 22,27 తేదిలలో గూడెం గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమా చార్యులు ,05,24,29నవంబర్, డిసెంబర్ 01 న మెట్ పల్లి గురుస్వామి మంత్రి అంజయ్య ల కరకమములచే సాముహిక మాలధారణ కార్యక్రమ తేదీలను నిర్ణయించారు. విధిగా మాల ధారణ చేసుకునే భక్తులు మెట్పల్లి ఆలయంలో సంప్రదించి మాలధారణ చేసుకోవాలని ఆలయ కమిటీ సుచించింది.ఈ కార్యక్రమం లో అలయ గురుస్వామి మంత్రి అంజయ్య, అలయకమిటి అధ్యక్షుడు దొమ్మటి ప్రవీణ్,ఉపధ్యక్షుడు అంకతి భరత్ కుమార్,కోశాధికారి బండారి మారుతి, కార్యవర్గ సభ్యులు చిలమంతుల శివ,చేపూరి రాము, పరిగణ నరేందర్, చెట్లపల్లి దేవేందర్, నారోజి కిరణ్, నారోజీ ప్రవీణ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గం రామగిరి మండలంలోని రామయ్యపల్లె గ్రామానికి ఆదివారం వచ్చిన తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కి, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ నాగేపల్లి క్రాస్ రోడ్ వద్ద శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్, రామగిరి మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్, రోడ్డ బాపు, నాయకులు అంబీరు శ్రీనివాస్, తీగల సమ్మయ్య, బాబురావు, గొర్రె నరేష్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతి



**ముత్తారం అక్టోబర్ 19(జనంసాక్షి)**ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన కొలిపాక కుమారస్వామి (50)అనే వ్యక్తి శనివారం రాత్రి వేళలో ఇంటిముందు డ్రైనేజీ వద్ద ప్రమాదవశాత్తు కింద పడడంతో తలకు తీవ్ర గాయాలు కాగా గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన కుమార్ స్వామి కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కుమార స్వామి ఆరోగ్య పరిస్థితి విషమించి మరణించినట్లు మృతుడి భార్య పద్మ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.మృతుడికి కుమారుడు మహేష్ భార్య పద్మ ఉన్నారు.

## సెంటనకాలనీలో షాపుల పైన సింగరేణి విజిలెన్స్ ఎంక్వయిరీ చేయాలి

### బిజెపి ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటనర్ కాలనీలో షాపులో పైన సింగరేణి విజిలెన్స్ ఎంక్వైరీ చేయాలని బిజెపి ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు సింగరేణి అధికారులు షాప్ యజమానులు కలిసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పేదవాడు ఒక భూనిరసుడు ఒక సింగరేణి కార్మికుని కుమారునికి ఒక్క షాపు కూడా లేదని ఉన్న షాపులు ఒక్కొక్కరికి రెండు మూడు షాపులు తీసుకొని పదివేల నుంచి 20వేల రూపాయలకు కిరాయిలకు ఇచ్చుకుంటున్నారని, దీనిపైన సింగరేణి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కార్మిక కుటుంబాల దగ్గర కూడా ఇష్టారాజంగా ధరలు అమ్ముతున్నారని, జివిస్టి తక్కువైనా కూడా ధరలు తక్కువ చేయడం లేదని, ఒక్క యజమాని రెండు మూడు షాపులు కలిగి ఉండడం ఇది ఎక్కడి న్యాయమని, ఇది ఎక్కడి విడ్డూరమాని, సింగరేణి కంపెనీని దోచుకుంటున్న షాపు యజమానుల పైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో బిజెపి పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సింగరేణి కంపెనీ 8వ కాలనీ మాదిరిగా ఒక 100 షాపులను సింగరేణి కంపెనీ నిర్మాణం చేసి భూ నిర్వాసితులకు మాజీ కార్మికులకు కార్మికుల పిల్లలకు ఉపాధికి కల్పించాలని, సింగరేణి కూడా లాభం వస్తదని తక్కువ రేటుతో కిరాయిల కు ఇవ్వాలని 100 షటార్లు నిర్మించాలని, ఈ సమస్య పైన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి, సింగరేణి సిఎన్ఎండి అండ్ డైరెక్టర్ (పా)కు ఫిర్యాదు చేస్తామని, బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. .

# రియాజ్‌ను ఎన్ కౌంటర్ చేయాలి

### బోధన్ ఏసిపికి బీజేపీ నాయకుల వినతి




**బోధన్, అక్టోబర్ 19 ( జనంసాక్షి ) :** కానిస్టేబుల్ ప్రమోద్ ను హత్య చేసిన రౌడీ షీటర్ రియాజ్ ను ఎన్ కౌంటర్ చేయాలని బోధన్ బీజేపీ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పసుపులేటి గోపి కిషన్ మాట్లాడుతూ, ఈనెల 17న నిజామాబాద్ వినాయక నగర్ లో సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ పై రియాజ్ కత్తితో దాడి చేసి హత్య చేయడం అమానుషమన్నారు. రియాజ్ ను వెంటనే ఎన్కౌంటర్ చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే సంఘ విద్రోహశక్తులను చట్ట వ్యతిరేకులను దేశ వ్యతిరేకులను గుర్తించి వారిని జైల్లో వేయాలన్నారు. పోలీస్ ఉద్యోగి పరిస్థితి ఇలా రక్షణ లేకుండా ఉంటే సామాన్య ప్రజల భద్రతపై ప్రశ్నార్థకం తలెత్తుతుంది కావున పోలీసు అధికారులు నిజామాబాద్, బోధన్ లాంటి సమస్యాత్మక ప్రాంతాలలో కార్డన్ సర్చ్ నిర్వహించి నిజామాబాద్ జిల్లాలో రౌడీ షీటర్లపై, దొంగలపై, చట్ట వ్యతిరేకులపై ఉగ్రవాదం పై కఠిన చర్యలు తీసుకోవాలని బోధన్ బిజెపి పట్టణ శాఖ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రమోద్ ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వారి పిల్లల విద్యాభ్యాసం ఖర్చులు ప్రభుత్వమే భరించి ప్రమోద్ గారి మృతి పట్ల రెండు కోట్ల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోడుకు ధర్మపురి, వినోద్ చిన్న, గుంత గంగాధర్, హన్మాండ్లు చారి, ప్రధాన కార్యదర్శులు రాజుల దేవి పవన్ కుమార్, మిర్జాపూర్ అరవింద్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఎనుగంటి గౌతమ్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏశాల సూరి, దళిత మోర్చా అధ్యక్షులు కలిగోట్ కృష్ణ, కార్యదర్శులు నిమ్మ శ్రీను, స్వప్నిల్, దేవకట్ట శివ, కందికట్ల వాసు, పేరుక వెంకటేష్, కస్ప లింగం, అడ్లూరిఫణి, లిర్రోఅనిల్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారులపై వరి పంట ధాన్యం ఆరబెట్టకండి ప్రమాదాలు నివారించండి




**వీణవంక అక్టోబర్ 19 (జనం సాక్షి)** వీణవంక మండల వ్యాప్తంగా వరి కోతలు ప్రారంభం కావడంతో రైతులకు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ వీణవంక మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇటీవల కొన్ని గ్రామాలు రైతులు తమ వరి పంటను ప్రధాన రహదారులపై ఆరబెట్టడం గమనించడం జరిగింది. రైతుల కష్టాన్ని రైతుల శ్రమను గౌరవిస్తూ రైతు సోదరులు దేశానికి అన్నదాతలు అన్నారు.కానీ పండించిన వరి ధాన్యాన్ని ప్రధాన రహదారులపై,గ్రామాల్లోని అంతర్గత రోడ్లపై ఆరబెట్టడం వలన రాత్రిపూట రోడ్డుపైన ప్రయాణం చేసే వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదం జరిగినప్పుడు ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని అన్నారు.పంట పండించిన వరి ధాన్యన్ని ఆరబెట్టడం వలన ప్రతి సంవత్సరం మండలంలో ఏదో ఒకచోట ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వారన్నారు. రహదారులపై వాహనాల రాకపోకలకు రహదారులపై ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగితే అది భారతీయ న్యాయ సంహిత బి ఎన్ఎస్-2023 చట్టం కింద సెక్షన్ 281,285, 106(1),125(%ఖ%) ప్రకారం శిక్షార్హులవుతారని అన్నారు.ప్రజల ప్రాణాల భద్రత మన అందరి బాధ్యత అన్నారు.రైతు సోదరులు తమ ధాన్యాన్ని రహదారులపై కాకుండా గ్రామాల్లో ఉన్న ఖాళీ ప్రదేశాలలో ఆరబెట్టుకోవాలని వారు కోరారు.

### చిరుత దాడిలో దూడ్డే మృతి

**నిజాంసాగర్ అక్టోబర్ 19 (జనంసాక్షి)**

నిజంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో ఊరి సమీపంలో గల పశువుల పాకలోకి చొరబడి ఒక బర్రె దుద్దెను చిరుత పులి చంపి తిన్నది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మల్లూరు గ్రామ సమీపంలో గుడిమే ప్రవీణ్ పశువుల పాక ఏర్పాటు చేసుకొని ఉంటున్నాడు శనివారం రాత్రి యధావిధిగా పశువుల పాక నిద్రించగా రాత్రి సమయంలో చిరుత పులి వచ్చి బర్రె దుడ్డెను చంపేసింది ఉదయం లేచి చూడగా బర్రె దుడ్డే విగత జీవి గా పడి ఉన్నదని తెలిపారు. ఇటీవల కొన్ని రోజుల క్రితం ఆ చుట్టుప్రక్కల చిరుత పులి సంచా రం ఉన్నదని గ్రామస్తులు తెలిపిన ఫారెస్ట్ అధికారులు పట్టించుకోలేదని గ్రామస్తులు అంటున్నారు. ఇకనైనా స్పందించి చిరుత పులి కాపాడాలని గ్రామ స్తులు కోరుతున్నారు.



# గంగాధర లో డిగ్రీ కళాశాలను మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**జనంసాక్షి గంగాధర :**
పేద మధ్యతరగతి విద్యార్థులకు డిగ్రీ కలను సాకారం చేసేందుకు చొప్పదండి ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం గంగాధర మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయించారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ అన్నారు.డిగ్రీ కళాశాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలో ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. గంగాధర మండలానికి డిగ్రీ కళాశాలను మంజూరు చేయించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ ప్రాంతంలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు.గంగాధర మండలం చొప్పదండి నియోజకవర్గానికి ముఖ్య కేంద్రంగా ఉందని నాలుగు మండలాలకు చెందిన దాదాపు 20 గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం గంగాధర మండలానికి వస్తారని పేర్కొన్నారు. గంగాధర ప్రాంత విద్యార్థులు డిగ్రీ విద్యను అభ్యసించాలంటే 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీంనగర్ పట్టణానికి వెళ్లవలసి వస్తుందని, దీంతో వ్యయ ప్రయాసలు భరించలేక చాలామంది విద్యార్థులు చదువును మధ్యలోనే వదిలేస్తున్నారని పేర్కొన్నారు. గంగాధరలో డిగ్రీ కళాశాల ఏర్పాటు 20 గ్రామాలకు చెందిన వందలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఉన్నత విద్యావంతుడైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని సంకల్పించారాని గుర్తు చేశారు. తన సంకల్పాన్ని ఆచరణలో పెడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గంగాధరలో డిగ్రీ కళాశాల మంజూరు చేయించారని పేర్కొన్నారు. గంగాధర మండలంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం వల్ల వందల మంది విద్యార్థులకు ఉన్నత విద్య చదివే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో చొప్పదండి నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్ గా ఏర్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య,సత్తు కనుకయ్య,రోమాల రమేష్,బుర్గు గంగన్న,వొడ్నాల యగ్నేష్ .సాగి అజయ్ రావు,కర్ర విద్యా సాగర్ రెడ్డి, గుజ్జుల బాపు రెడ్డి, పడితపల్లి కిషన్,కర్ర బాపు రెడ్డి ,,వేముల భాస్కర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి, గరిగంటి కరుణాకర్,దోమకొండ మహేష్,ముచ్చ శంకరయ్య,మంత్రి లత మహేందర్,పడాల రాజన్న,దాతు అంజి,పెంచాల చందు,అట్ల శేఖర్ రెడ్డి,గంగాధర ప్రవీణ్, గంగినేని నవిన్, లింగయ్య,దానే ఓదెలు, పెద్దల్ల రాజేశం,ఎగుర్ల మల్లేశం,పిట్టల మల్లేశం,పలుమారి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# కత్తులతో వీరంగం సృష్టించిన యువకుల అరెస్ట్

సాయంత్రం 7 గంటల సమయంలో గర్రెపల్లిలోని నయీమ్ చికెన్ సెంటర్ వద్దకు చేరుకొని నయీమ్ ను,చంపాలని పథకంలో భాగంగా చికెన్ సెంటర్ లోకి వెళ్లి చికెన్ కావాలని అడిగి గొడవకు దిగారు. చికెన్ సెంటర్లో నయీమ్ తమ్ముడు రషీద్ లు ఉండగా ఇద్దరిపై గొడవకు దిగారని, గొడవ దిగిన ఐదుగురు ఒకేసారి చేతులతో పిడి గుద్దులు గుద్దుతూ చికెన్ కొట్టే కత్తులను తీసుకొని నయీమ్ ,అతని తమ్ముడు రషీ దు లపై దాడికి పాల్పడ్డారని ,సంఘటన గమనించిన చుట్టుపక్కల వారు రావడంతో తమ కారులో గోదావరిఖనికి పారిపోయారని తెలిపారు. హైదరాబాద్ కు వెళ్లి తల దాచుకుందామని వెళుతున్న క్రమంలో శుక్రవారం సుల్తానాబాద్ పోలీసులు మండలంలోని కాట్నపల్లి సమీపాన పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నిందితులు వాడిన కారు పోలీసుల సమీపానికి రాగానే వారిని గమనించిన పోలీసులు నిందితుల ను ఐదుగురిని వారు హత్యకు ఉపయోగించిన కత్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిధితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం నవంబర్ 15 నుండి భగవద్గీత కంఠస్థ పోటీలు

**సుల్తానాబాద్,అక్టోబర్ 19(జనంసాక్షి) :**
తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గీతా జయంతినీ పురస్కరించుకొని భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నవంబర్ 15 నుండి ప్రతీ జిల్లాలో ప్రారంభమవుతున్నాయని తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మ ప్రచార పరిషత్ పెద్దపల్లి జిల్లా ధర్మాచార్యులు మెంగని చంద్రశేఖర్ తెలిపారు. ఇట్టి విషయమై చంద్రశేఖర్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి గీత జయంతికి చిన్నపిల్లల నుండి భక్తి భావం పెంపొందించుటకై భగవద్గీత కంఠస్థ పోటీలు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈ సంవత్సరం 11వ నెల 15 తారీకు నుండి అన్ని జిల్లాలలో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో పోటీలు నిర్వహించుటకు త్వరలోనే తేదీ స్థలము నిర్ణయించి మళ్లీ తెలియజేస్తామని, పెద్దపల్లి జిల్లాలో ఉన్న పాఠశాలల్లో ఉన్న విద్యార్థులందరూ ఇట్టి పోటీలో పాల్గొనాలని పాఠశాల యాజమాన్యాలు పిల్లలను ప్రోత్సహించి ఇట్టి పోటీలో పాల్గొనేలా చూడాలని చంద్రశేఖర్ కోరారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు 14వ అధ్యాయము,గుణత్రయ విభాగయోగము ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు.
ప్రథమ బహుమతి: రూ.1116
మెమెంటో,ద్వితీయ బహుమతి: రూ.816
మెమెంటో,తృతీయ బహుమతి: రూ.516
మెమెంటో
10వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు
విద్యార్థులు
16వ అధ్యాయము దైవాసుర
సంపద్విభాగయోగము బహుమతులు : ప్రథమ బహుమతి: రూ.1116 మెమెంటో,ద్వితీయ బహుమతి: రూ.816 మెమెంటో,తృతీయ బహుమతి: రూ.516 మెమెంటో
18 నుండి 45 సంవత్సరాల వరకు వయస్సు
గలవారు
నిత్యజీవితంలో భగవద్గీత భావ విశ్లేషణ
బహుమతులు :
ప్రథమ బహుమతి: రూ.1116
మెమెంటో,ద్వితీయ
బహుమతి:
రూ.816
మెమెంటో,తృతీయ
బహుమతి:
రూ.516
మెమెంటో
మొత్తం బహుమతుల
విలువ: రూ.7,344



ఉపాధ్యాయులు
తల్లిదండ్రులు ధార్మికపరులు అందరూ తమ పిల్లలను ప్రోత్సహించి పవిత్ర కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని సూచించారు. పోటీలో పాల్గొనే వారు రిజిస్ట్రేషన్ కోసం పెద్దపల్లి జిల్లా తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యులు మెంగని చంద్రశేఖర్ 99120 78519 ఉమ్మడి కరీంనగర్ వరంగల్ జిల్లాల టీటీడీ కార్యక్రమ నిర్వాహకులు రామిరెడ్డి కృష్ణమూర్తి మొబైల్: 7396950725 ఈ నెంబర్లలో సంప్రదిస్తూ పేర్లు నమోదు చేసుకోవాలని మెంగని చంద్రశేఖర్ తెలిపారు.

# బీసీ ఉద్యమానికి మద్దతు కొనసాగించండి

## తాళ్లపల్లి మనోజ్ గౌడ్



**సుల్తానాబాద్,అక్టోబర్ 19(జనంసాక్షి) :**
జనాభా దామాషా ప్రకారం బీసీలకు శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేయబోయే ఆందోళన కార్యక్రమాలకు పార్టీలకతీతంగా బీసీ బిడ్డలందరూ పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తామని గొప్పలు చెప్పుకుంటున్న బీసీ నాయకులు బిసి ఆందోళన కార్యక్రమాలలో పాల్గొనకుండా ఉండడం సిగ్గుచేటని అన్నారు. ఏ పార్టీలో ఉన్న బీసీలందరం ఐక్యంగా ముందుకు సాగాలని, అవసరమైతే మరో తెలంగాణ ఉద్యమంలో బీసీ ఉద్యమాన్ని చేయాల్సిన అవసరం ఉందని మనోజ్ గౌడ్ పిలుపునిచ్చారు.

# మండల పంచాయతీ అధికారిగా ఎంపికైన పవన్ కు కాలనీ మహిళల ఘన సన్మానం



**సుల్తానాబాద్,అక్టోబర్ 19(జనంసాక్షి) :**
పట్టణ కేంద్రం స్వప్న కాలానికి చెందిన పిట్టల పద్మ - సాగర్ దంపతుల కుమారుడు పవన్ కుమార్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాలలో 327 ర్యాంకు సాధించి, నిన్న హైదరాబాదులోని శిల్పారామం లో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి ద్వారా మండల పంచాయతీ అధికారిగా నియామక పత్రం అందుకున్నారు. గత ఆరు నెలల క్రితం ప్రభుత్వ విడుదల చేసిన గ్రూప్ 4 పరీక్షలలో ఎంపికై పెద్దపల్లి కమర్షియల్ టాక్స్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న పవన్ ఎంపిక పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ పవన్ ను మహిళలు మిఠాయిలు తినిపించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి, కాలనీ మహిళలు రాజేశ్వరి, రమాదేవి,శ్వేత,శారద,మౌనిక, మేఘమాల,రాధా మనిషా, రమ్య, సుజాత,తదితర మహిళలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిక..

**○ అంతర్గాం మండలంలో బీఆర్ఎస్ ఖాళీ.. ○కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మక్కాన్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
అంతర్గాం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు తిరుపతినాయక్, మండల అధ్యక్షులు హనుమాన్‌రెడ్డి ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాగూర్ చేతులమీదుగా అంతర్గాం మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అంతర్గాం మండలంలో తిరుపతినాయక్ నేతృత్వంలో 30 మంది కార్యకర్తలు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీకి తమమద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ వారికి కండువా కప్పి స్వాగతం పలికారు.అనంతరం మాట్లాడుతూ మనం అందరం కలిసికట్టుగా పనిచేస్తే రామగుండం నియోజకవర్గం, అంతర్గాం మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు . పార్టీ బలోపేతం



కోసం మీ అందరూ కృషి చేయాలని తెలిపారు.పార్టీలో చేరిన ముఖ్యులు అంతర్గం గ్రామ ఉప సర్పంచ్ ధారవేణి సంతోష్, తమ్మనవేని మణికుమార్, అజయ్, ప్రవీణ్, ఇతర నాయకులు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హనుమాన్ రెడ్డి, భునోత్ తిరుపతినాయక్, కంపెల్లి సంతోష్, ఎన్ఎస్‌యుఐ మండల ప్రెసిడెంట్ ప్రశాంత్,అంతర్గాం ప్రాంత ప్రముఖ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ను చంపిన రియాజ్ ను ఎన్ కౌంటర్ చేయాలి

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచందర్



**ఎడపల్లి, అక్టోబర్ 19 ( జనంసాక్షి ) :**
విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ ప్రమోద్ ను అత్యంత రాక్షసంగా పొడిచి చంపిన హంతకుడు రియాజ్ ను వెంటనే ఎన్ కౌంటర్ చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కందగట్ల రాంచందర్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ, శాంతి భద్రతల విషయంలో పోలీసుల ప్రాణాలకే రక్షణ కరువైన దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొనడం తీవ్ర విచారకరమన్నారు. పాత నేరస్తుడిని విచారించేందుకు తీసుకు వెళుతుండగా శు క్రవారం నడిరోడ్డుపై విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ ప్రమోద్ ను కత్తితో పొడిచి చంపడం రాష్ట్ర పోలీసు యంత్రాంగానికే సవాలుగా మారిందన్నారు. ఇది కూడా ఎక్కడో అడవి ప్రాంతంలోనో, లేక మారుమూల పల్లెల్లో చోటు చేసుకున్నది కాదని నిజామాబాద్ మహా నగరంలో నడిరోడ్డుపై ఇంతటి దారుణం చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీనత వల్లే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. అసలు ఆ నిందితుడికి మారణా యుధాలు ఎలా లభ్యమయ్యాయి..? ఇంతకు ముందు ఇంకా ఎంతమందిని ఈ విధంగా చంపాడు..? వెలుగులోకి రాని కేసులు ఇంకా ఎన్ని ఉన్నాయో..? అన్ని కూడా వెలికి తీసి ఇంతటి క్రూరమైన మనస్తత్వం కలిగిన హంతకులను రాష్ట్ర పోలీసు యంత్రాంగం స్పందించి వెంటనే ఎన్ కౌంటర్ చేయాలన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యమిస్తూ హంతకులకు మద్దతిస్తే సమాజంలో శాంతిభద్రతలకు మరింత విఘాతం కలుగడంతో పాటు. ప్రజల భద్రత అయోమయంలో పడుతుందన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఒక యువ కానిస్టేబుల్ ప్రమోద్ ను చంపడమే కాకుండా మరో ఎస్సై ను కూడా చంపేందుకు ప్రయత్నం చేసిన రియాజ్ ను ఇప్పటికి పట్టుకోకపోవడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. దీనికంతటికి రాష్ట్ర ప్రభుత్వపు ఓటు బ్యాంకు కారణమనే భావనలో తెలంగాణ సమాజం ఆలోచిస్తున్నదని, ఘటన జరిగి ఇంత సమయం గడిచినా కూడా రియాజును పట్టుకోకపోవడం, ఎన్కౌంటర్ చేయకపోవడం అనేది ఓటు బ్యాంకు రాజకీయాలకు పరాకాష్టగా భావించాల్సి ఉంటుందన్నారు. రోడ్డుపై పిల్లి చనిపోతేనో, లేక కుక్క చనిపోతేనో స్పందించే జంతు ప్రేమికులు ఉన్నారు. కానీ, విధి నిర్వహణలో అత్యుత్తమ కర్తవ్యం నిర్వహిస్తున్న ఒక కానిస్టేబుల్ హత్యకు గురైతే స్పందించేందుకు మనసు రాకపోవడం విచిత్రం. అటు ఉద్యోగ సంఘాలు కానీ, ఇటు తోటి పోలీసు సంఘాలు కానీ, మానవ హక్కులు కానీ స్పందించకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చేతిలో మారణ ఆయుధాలు ధరించి తిరుగుతున్న వ్యక్తికి ఉగ్రవాదిని మించిన క్రూరమైన మనస్తత్వం ఉందనే విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. హంతకుడి కులము, లేక మతము చూసి భయపడకుండా, జరిగిన దుర్మార్గాన్ని ముక్తకంఠంతో ఖండించి జరిగిన దారుణానికి జవాబు చెప్పాలని, బాధితులకు బాసటగా నిలవాలని డిమాండ్ చేశారు.

**కర్తవ్య నిష్ఠలో ప్రమోద్ ఆదర్శం..!**
ప్రాణాలకు తెగించి కర్తవ్య నిష్ఠ నిర్వహిస్తున్న ప్రమోద్ పోలీస్ యంత్రాంగానికి ఆదర్శమన్నారు. నేరస్తులను పట్టుకోవడంలో ప్రమోద్ చేసిన సాహస చర్య పోలీసులందరికీ మార్గదర్శకమని కొనియాడారు.

**రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి..!**
విధి నిర్వహణలో ఉన్న ప్రమోద్ ను అత్యంత క్రూరంగా చంపడం తీవ్రంగా కలచి వేస్తున్న అంశము. ఆ కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నాము. ఒక నరహంతకుడి చేతిలో హత్యకు గురైన ప్రమోద్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఉగ్రవాద మనస్తత్వం కలిగిన నరహంతకుడు రియాజ్ ను ఎన్కౌంటర్ చేయడమే ప్రమోద్ కు నివాళి అందించినట్లు అవుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచందర్ అన్నారు.

# అంబులెన్స్‌లో మహిళా ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

## 108 సిబ్బందికి భర్త సంతోష్ కృతజ్ఞతలు



**గాంధారి, అక్టోబర్ 18 (జనంసాక్షి)**
మండలం పోతంగల్ గ్రామానికి చెందిన కొత్తపల్లి పద్మ, పురిటినొప్పులు ఎక్కువ రావడం తో భర్త సంతోష్, 108 అంబులెన్సు సంప్రదించగా వెంటనే అంబులెన్స్ సిబ్బంది సురేష్, నరేష్, సిబ్బంది వెంటనే పోతంగల్ కీ చేరుకొని పద్మ కీ నొప్పులు ఎక్కువ రావడం చూసి మార్గం మధ్యలోనే అంబులెన్సు లో నే నార్మల్ డెలివరీ చేసిన 108 సిబ్బంది సురేష్, ఈ ఆర్ సి పి డాక్టర్ మౌనిక, సలహా తో మెరుగైన వైద్య ఆదిస్తూ హాస్పిటల్ కీ తీసుకువెళ్లారు. పద్మ కీ ఇది మూడవ వ కనుపూ అవ్వడం మొదటి రెండు ఆడబిడ్డ పుట్టారని మూడవ కనుపూ బాబు పుట్టడం తో భర్త సంతోష్ అంబులెన్సు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. తల్లి ని పుట్టిన బాబు కీ ట్రీట్మెంట్ ఇస్తూ సిహెచ్ సి గాంధారి హాస్పిటల్ కీ తీసుకెళ్లారు.

## తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ బైరన్ ఆధ్వర్యంలో

## దసరా ,సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు

**సదాశివ నగర్ అక్టోబర్ 19 (జనం సాక్షి)**
పిల్లల నృత్యలు అందరినీ ఆకట్టుకున్నాయి. వారం రోజుల పాటు ఎంతో కష్టపడి దీనిని కమిటీ సభ్యులు ముందుకు తీసుకువెళ్లారు. ఇందులో భాగంగా కమిటీ సభ్యులు పోచన్న, వెంకటస్వామి, శ్రీనివాస్ శ్రీనివాస్, మురళి, సంజీవ్గ సభ్యులు డాక్టర్ బ్రహ్మ సాగర్, డాక్టర్ సుభాష్ రెడ్డ,ముక్య అతిథులుగా హాజరు అయ్యారు. ఇందులో భాగంగా తెలంగాణ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలంగాణ పసందైన వంటలు అందరినీ ఎంతో ఆకట్టుకున్నాయి. ఇందులో దాదాపుగా 150 కుటుంబలు పాల్గొన్నారు.ఇందులో భాగంగా గోరేటి వెంకన్న గారి పాటకు మగ వాళు కూడా ఆట పాటలతో అలరించరు.



# ఆపదలో ఉన్న కుటుంబానికి అన్ని తానై..

**- బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ హామీ**



రామడుగు(జనంసాక్షి):
చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం గుండి గోపాలరావుపేట్ గ్రామానికి చెందిన ఎలగందుల ప్రకాష్ దుబాయ్‌లో గుండె పోటుతో మృతిచెందగా నేడు వారి స్వగ్రామంలో భౌతిక కాయనికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అంత్యక్రియలకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. అంతేకాక భవిష్యత్తులో కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదుకుంటానని హామీ ఇచ్చి, ప్రభత్వం తరపున రూ.లక్ష ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కర్ర సత్యప్రసన్నవెంకటరాం రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నగరపాలక సంస్థ 5వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదివారం ప్రారంభించారు. నూతనంగా ఎన్నికైన 5వ డివిజన్ అద్యక్షుడు కుందురు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గంగానగర్ 5వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాగూర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.



# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

## ఆర్ఎస్ఎస్ కరినగర్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళి దర్ జి.







కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 19 (జనంసాక్షి):
ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వేములవాడ ఖండ ఆధ్వర్యంలో విలాసాగర్ గ్రామ పురవీధుల గుండా పథసంచలన్ కార్యక్రమం జరిగింది. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాల మైదానంలో జరిగిన సమావేశానికి ప్రధాన వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ కరినగర్ విభాగ్ సహా వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళిదర్ జి. పాల్గొని స్వయం సేవకులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...1925లో విజయదశమి రోజున ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని తెలిపారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలోపాటించబడాలన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలాసాగర్ ఉపమండల, పరిసర గ్రామాల స్వయం సేవకులు వివిధ సంఘ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారని ఖండ కార్యవాహ కొండం పుల్లారెడ్డి తెలిపారు.

# భాధిత కుటుంబాలని పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి







**ఇస్రాజివాడి లో 4 కుటుంబాలను సరం పల్లిలో ఒక కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (జనంసాక్షి)**
ఇస్రోజివాడిలో 4 కుటుంబాలకు పరామర్శించి ఆర్థిక సాయం అందించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఇస్రోజీ వాడి గ్రామానికి చెందిన మచ్చ భూమయ్య, కడారి రోడయ్య, దుబ్బాక ఎల్లయ్య,,అనారోగ్యంతో చనిపోగా, అలాగే, వికలాంగుడిగా ఎన్నో రోజుల నుంచి బాధపడుతున్న షేక్.షరీఫుదీన్, ఆ విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట తాజా మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్,జూలూరి సుధాకర్,పిడుగు సాయిబాబా, చాట్ల వంశీ, శంకర్ రావు, మామిళ్ళ రమేష్,నిమ్మ విజయ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు గౌరు నవీన్ కుమార్.,మధని శంకర్, చిన్న మల్లేష్, చెత్కూరి చిన్న సాయిలు, మచ్చ లింగం గంగరాజు చెట్కూరి నర్సింలు పర్శరములు. దుబ్బాక నడిపి రాజు, దుబ్బాక దత్తు షేక్ అజీజ్, కొప్పుల స్వామి, చేట్కూరి ప్రణీత్, చెట్కూరి జిమ్ మహిపాల్, కదరీ మహీపాల్ తదితరులు పాల్గొన్నారు.కామారెడ్డి మండల్ క్యాసంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ లీడర్ భూమని బాలరాజ్ ను పరామర్శించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. అలాగే క్యాసంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ లీడర్ భూమని బాలరాజ్ పరామర్శించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఇటీవలే ఆక్సిడెంట్ లో గాయపడ్డ భూమని బాలరాజు, అలాగే మాజీ సర్పంచ్ అంజన్ రెడ్డి గారి తండ్రి ఇటీవల చనిపోవడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు,తాజా మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్,జూలూరి సుధాకర్,పిడుగు సాయిబాబా, చాట్ల వంశీ, శంకర్ రావు, మామిళ్ళ రమేష్,నిమ్మ విజయ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# సమాజ అభివృద్ధికి పోషణ.. విద్య ప్రధానం..

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ఠాకూర్..

**రామగుండం, జనంసాక్షి :**
సమాజ అభివృద్ధికి పోషణ..విద్య..ఆరోగ్యం ప్రధానం అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు.అంతర్గాం మండలంలోని రైతు వేదికలో పోషణ మాసంలో భాగంగా సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమానికి. అయన సతీమణి మనాలిఠాకూర్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు.ఇందులో భాగంగా పలువురు మహిళలకు సీమంతం,చిన్నారులకు అక్షరాబ్యాసం నిర్వహించారు.పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యాంగా ఉంటుందని,ఆరోగ్యావంతమైన రాష్ట్రంగా నిలుపుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తూం రవీందర్‌పటేల్, సీడీపీఓ అలేఖ్య, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**వేములవాడ, అక్టోబర్ 19 (జనంసాక్షి):**
వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ, లయన్స్ క్లబ్ రాజన్న ఆధ్వర్యంలో సన్రైజ్ హాస్పిటల్స్ కరీంనగర్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుంటారని, దేశంలో గాని రాష్ట్రంలో గాని ఎప్పుడు ఏ విపత్తు వచ్చినా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతారని తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పది లక్షల పరిమితికి పెంచడం పేదలకు మేలు చేసే నిర్ణయమని అన్నారు.వైద్య శిబిరానికి హాజరైన ప్రజలకు వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో లయన్స్ క్లబ్ సభ్యులు, సన్రైజ్ హాస్పిటల్స్ బృందం ముఖ్య పాత్ర పోషించారు. భవిష్యత్తులో కూడా లయన్స్ క్లబ్ వారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు.

# సురక్షిత దీపావళి కోసం కామరెడ్డి పోలీస్ సమగ్ర మార్గదర్శకాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (జనంసాక్షి)**
జిల్లా ప్రజలకు మరియు పోలీసు సిబ్బందికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర దీపావళి పండుగను సురక్షితంగా, ప్రశాంతంగా, ప్రమాదరహితంగా జరుపుకునేందుకు కామరెడ్డి జిల్లా పోలీస్ శాఖ తరఫున జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు ప్రజలకు భద్రతా మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. అగ్నిప్రమాదాలు, గాయాలు మరియు శబ్ద కాలుష్యాన్ని నివారించడానికి బాధ్యతాయుతంగా జరుపుకోవాల్సిన అవసరాన్ని తెలిపారు.బాణసంచా భద్రతా సూచనలు:దీపావళి సందర్భంగా బాణసంచా కాల్చేటప్పుడు ప్రతి ఒక్కరూ భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలి. పటాకులు కాల్చేటప్పుడు బహిరంగ ప్రదేశాలను మాత్రమే ఎంచుకోవాలి మరియు మండే పదార్థాలు, వాహనాలు వంటి వాటికి దూరంగా ఉండాలి. సింథటిక్ దుస్తులు కాకుండా కాటన్ దుస్తులు ధరించడం మంచిది. పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే పటాకులు కాల్చాలి. ప్రమాదం తలెత్తిన పరిస్థితిలో ఉపయోగించేందుకు నీరు, ఇసుక లేదా అగ్నిమాపక యంత్రం సిద్ధంగా ఉంచాలి.డడ్ క్రాకర్లను తిరిగి వెలిగించరాదుబీ 15-20 నిమిషాల తరువాత వాటిని నీటిలో నానబెట్టాలి. ఇళ్లలో, టెర్రస్‌లపై లేదా మూసివేసిన ప్రదేశాలలో పటాకులు పేల్చరాదు. అలాగే జంతువులు లేదా మనుషుల వైపు పటాకులు విసరరాదు. ఈ సూచనలు పాటించడం ద్వారా సురక్షితమైన, ఆనందదాయకమైన దీపావళి జరుపుకోవచ్చు.దీపాలు మరియు లైటింగ్ భద్రత: దీపావళి సందర్భంగా ఇళ్లు అలంకరించే సమయంలో ప్రతి ఒక్కరూ భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలి. దీపాలు మరియు కొవ్వొత్తులను స్థిరమైన, మండని ఉపరితలాలపై ఉంచాలి. అవి కర్టెన్లు, కాగితపు అలంకరణలు, విద్యుత్ వైర్ల వంటి మండే వస్తువులకు దూరంగా ఉండేలా చూడాలి. వెలిగించిన దీపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ గమనించకుండా వదిలి పెట్టరాదు. విద్యుత్ లైటింగ్ ఉపయోగించేటప్పుడు నాణ్యత కలిగిన లైట్లు మాత్రమే వాడాలి మరియు సాకెట్లను ఓవర్‌లోడ్ చేయకుండా జాగ్రత్తపడాలి.శబ్దం మరియు పర్యావరణ పరిరక్షణ:దీపావళి వేడుకల్లో శబ్దం మరియు కాలుష్య నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశించిన సమయ పరిమితులను తప్పనిసరిగా పాటించాలి. ఆసుపత్రులు, విద్యాసంస్థలు మరియు వృద్ధాశ్రమాల సమీపంలో పటాకులు పేల్చరాదు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా గ్రీన్ క్రాకర్లు పర్యావరణహిత పటాకులు వాడటానికి ప్రజలను ప్రోత్సహించారు. ఈ సూచనలు పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ సురక్షితంగా, పర్యావరణహితంగా, ఆనందభరితంగా దీపావళి పండుగను జరుపుకోవచ్చు.అత్యవసర సంప్రదింపు నంబర్లు ప్రజల భద్రత కోసం అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు ఇవిపోలీస్ కంట్రోల్ రూమ్ పిసిఆర్ 100 లేదా 8712686133ఫైర్ కంట్రోల్ రూమ్ 101ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ ఈ ఆర్ ఎస్ ఎస్ 112 అత్యవసర పరిస్థితుల్లో పై నంబర్లకు వెంటనే సమాచారం ఇవ్వడం ద్వారా త్వరితగతిన సహాయం పొందవచ్చు.జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ ప్రజల భద్రత మాకు అత్యంత ప్రాధాన్యం. ప్రతి ఒక్కరూ పటాకులను జాగ్రత్తగా ఉపయోగించి, చట్టపరంగా మరియు బాధ్యతాయుతంగా ఈ దీపావళిని జరుపుకోవాలని కోరుతున్నాము. మీ జాగ్రత్త మీ కుటుంబ సురక్షకు హామీ. అని తెలిపారు.కామారెడ్డి పోలీస్ శాఖ చట్టం మరియు శాంతి భద్రతలను కాపాడుతూ, ప్రజలకు సురక్షితమైన మరియు ఆనందభరితమైన దీపావళి శుభాకాంక్షలు తెలుపుతోంది.

